తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఖమ్మం, మహబూబ్ నగర్
శనివారం 31-8-2024 పేజీలు : 8










8 లో..

# మున్సిపాలిటీలో కీలక పోస్టులన్నీ ఖాళీ

**- భర్తీకాక ప్రజలకు ఇబ్బందులు - ఇన్‌చార్జీలతోనే కొనసాగుతున్న పనులు**

కాగజ్‌నగర్, ఆగస్టు 30: కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో కీలక పోస్టులన్నీ ఖాళీలుగా ఉన్నాయి. ఈ మున్సిపాల్టీలో 71పోస్టులు ఉండగా, ఇందులో ప్రస్తుతం 51మంది ఉద్యోగులు వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్నారు. ఇంకా 20పోస్టులు ఖాళీలుగానే ఉన్నాయి. పూర్తి స్థాయిలో సిబ్బందికి లేకపోవటంతో ఇన్‌చార్జీలతోనే వెళ్లదీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. శానిటరీ జవాను 2పోస్టులు ఉండగా ఇందులో 1 ఖాళీగా ఉంది. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు 2ఉండగా, అందులో ఒకటి ఖాళీగా ఉంది. అలాగే సీనియర్ అసిస్టెంట్‌లు 4 పోస్టులు ఉండగా, ఒక పోస్టు ఖాళీ ఉంది. జూనియర్ అసిస్టెంట్లు ఏడు పోస్టులుండగా, ఇందులో మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాచ్‌మెన్ పోస్టులు రెండు ఉండగా, ఒక పోస్టు ఖాళీగా ఉంది. పబ్లిక్ హెల్త్ వర్కర్స్ 34మంది ఉండాల్సి ఉండగా, ఇందులో 12పోస్టులు ఖాళీగా లున్నాయి. అటెండర్లు ముగ్గురు ఉండాల్సి ఉండగా, ఒక పోస్టు ఖాళీ ఉంది. ఇంతవరకు ఆయా ఖాళీల్లో ఎవరినీ భర్తీ చేయలేదు. పట్టణంలోని టౌన్‌ప్లానింగ్ పోస్టులో పనిచేస్తున్న అధికారి యశ్వంత్ ఇన్‌చార్జీగా కొనసాగుతున్నారు. ఆయన కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, డీటీసీపీవో, నస్పూర్, ఆదిలాబాద్, చెన్నూరు మున్సిపాల్టీలకు ఇన్‌చార్జీగా విధులు నిర్వహిస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారి పట్టణంలో నూతన ఇళ్ల నిర్మాణానికి అనుమతుల కోసం విచారణ చేయటం, ఆక్రమణల తొలగించాల్సి ఉంటుంది. ఇంతటి ముఖ్యమైన స్థానానికే ఇన్‌చార్జి అధికారి కేటాయించారు. దీంతో కొన్ని సందర్భాల్లో పనులు ముందుకు సాగక పట్టణవాసులు ఇబ్బందులు పడుతున్నారు.



# డెంగీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- అధికారులు వసతిగృహాలను తనిఖీ చేయాలి**
**- ఓటరు జాబితాను వచ్చేనెల 21లోగా పూర్తి చేయాలి**
**- కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట టౌన్, ఆగస్టు 30 :** డెంగీ పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. పేట కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు వసతిగృహాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. డెంగీ కేసులు ఎక్కువగా నమోదైన చోట్ల దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకో వాలన్నారు. ఆగస్టు నెలలో నమోదైన డెంగీ కేసులపై కలెక్టర్ ఆరా తీశారు. ఎంపీడీవోలు, ఎంపీవోలు, మెడికల్ అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని విషజ్వరాల నియంత్రణకు పాటుపడాలన్నారు. పట్టణ ప్రాంతంలోనూ కమిషనర్లు సమన్వయం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో తప్పనిసరిగా ఫ్రైడే డ్రైడే ప్రతీ శుక్రవారం నిర్వహించాలన్నారు. విష జ్వరాల కేసుల వివరాలను మెడికల్ అధికారులు ఎంపీడీవో, ఎంపీవోలకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని 37 వసతిగృహాల్లో ఒక్క ఫుడ్ పాయి జన్, స్నేక్ బైట్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

సమస్యలపై ఆందోళన చేసే అవకాశం లేకుండా వసతిగృహాల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. సెలవు దినాల్లో వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ బాటిల్స్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు.

## వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

### ఎమ్మెల్యే మట్టా



అక్షర విజేత/ సత్తుపల్లి – వర్షాల కాంఇంగా సత్తుపల్లి ప్రధాన రహదారి రింగ్ సెంటర్ నందు ఏర్పడిన గుం తలకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశించారు. రోడ్లపై పడ్డ గుంతలను ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలిచారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడకుండా తక్షణమే చర్యలు చేపట్టాల న్నారు. కాంగ్రెస్ నాయకులు ఎండీ కమల్ పాషా, ప్రసాద్, సారధిరెడ్డి తదితరులు ఎమ్మెల్యే వెంట వున్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**నిర్వాహకులు నిబంధనలు పాటించాలి   భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**గణేష్ మండపాల నిర్వాహ కులు నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అంతేకాకుండా నియమ నిబంధనలు పాటించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమజ్జనం తేదీ ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https:/ /policeportal. tspolice .gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ పొందాలని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. వృద్ధులు చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని తెలిపారు. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదని చెప్పారు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఇసుక ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం పేకాట అడటం లక్కీ డ్రాలు నిర్వహించడం అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు మతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం పాటలు పాడటంపై పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని చెప్పారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు ప్లాస్టిక్ సంచులు వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పి రోహిత్ రాజు సూచించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**దోమలు వ్యాప్తి కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటి పరిసరాలతో పాటు చుట్టుపక్కల పారిశుధ్యం ఫీవర్ సర్వే చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** వర్షాకాలంలో నిలువ నీరు ఉండకుండా ఎప్పటికప్పుడు డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి దోమలు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం డ్రై డే కార్యక్రమం సందర్భంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు పారిశుధ్య కార్యక్రమాలు, వివిధ గ్రామాల్లో వచ్చిన ప్రాంతాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు.కొత్తకోట మున్సిపాలిటీలో 4, 11వ వార్డులు, మదనాపూర్ మండలంలో గోపన్ పేట ప్రాథమిక సబ్ సెంటర్, నర్సింగాయ పల్లి, మదనాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొత్తకోట మండలం నాటెవల్లి గ్రామపంచాయతీల్లో పర్యటించారు.జ్వరం వచ్చిన ప్రాంతంలో పారిశుధ్య పనుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చుట్టుప్రక్కల ప్రాంతంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను శుభ్రం చేయించి పాజిటివ్ వచ్చిన ఇంట్లో పేరత్ర్యన్ మందు పిచికారి చేయించాలని సూచించారు. వైద్య, పారిశుధ్య సిబ్బంది సమన్వయంతో పని చేసి మరిన్ని పాజిటివ్ కేసులు కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. గోపన్ పేట ప్రాథమిక సబ్ సెంటర్లో మొక్కను నాటిన కలక్టర్ అవుట్ పేషంట్స్ రిజిస్టరు, మందుల నిల్వ రిజిస్టర్ ను పరిశీలించారు.మదనాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష చేయించుకున్న జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఈ మధ్యకాలంలో వచ్చిన అవుట్ పేషంట్లు, అందులో జ్వరంతో వచ్చిన వారు ఎంతమంది, ఎంతమందికి రక్త నమూనాలు సేకరించారు వాటిలో పాజిటివ్ కేసులు ఎన్ని అని ప్రశ్నించారు. బర్త్ ప్లాన్ ఈ.డి.డి రిజిస్టరు ను పరిశీలించారు. రక్త పరీక్షలు సరిగ్గా చేస్తున్నారా లేదా అని పరిశీలించడానికి కలెక్టర్ స్వయంగా రక్త నమూనా ఇచ్చి డెంగ్యూ, సి.బి.పి. పరీక్షలు చేయమని ల్యాబ్ టెక్నీషియన్ కు ఇచ్చారు. రక్త పరీక్ష నిర్వహించిన విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వైద్య శాఖ నుండి ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. ప్రవలిక, కొత్తకోట ప్రత్యేక అధికారి స్వరన్ సింగ్, మదనాపూర్ ప్రత్యేక అధికారి మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ సూర్య కుమార్, తహశీల్దార్లు జి. బాల్ రెడ్డి, అబ్రహం లింకన్, ఎంపీడీఓ లు, ఇతర వైద్య సిబ్బంది తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే మట్టా - సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి**

**- నాటిన మొక్కలను సంరక్షించాలి**

**అక్షర విజేత / సత్తుపల్లి** –సీజనల్ వ్యాదులు ప్రబలుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, కౌన్సిలర్లతో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్లు ప్రబలకొండ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించాలన్నారు. పారిశుధ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల పరిసర ప్రాంతాల్లో నీళ్లు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. దోమలు, ఈగల నివారణకు ప్రతి వార్డులో ఫాగింగ్ చేస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. ట్రీ గార్డ్స్ ఏర్పాటుచేసి, రెండు, మూడు వార్డులకు కలిపి మొక్కలను సంరక్షించడానికి ఒక్కొక్కరి



చొప్పున మున్సిపల్ సిబ్బందిని కేటాయించాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ ఛైర్ పర్సన్ తోట సుజలారాణి, వార్డ్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన మాజీ జడ్పీటీసీ



**అక్షర విజేత/గట్టు:** మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ PHC గట్టు మంద హుస్సేన్ గారి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై, వారిని శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు,ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడుతూ గత 33సంవత్సరాల నుంచి ఆరోగ్య శాఖలో సేవలు అందించిన హుస్సేన్ కి అభినందలు తెలిపారు నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో సిద్ధప్ప,మాజీ ఎంపీపీ విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ ధనలక్ష్మి,రంగస్వామి,రామకృష్ణ,పార్టీ సీనియర్నాయకులుఅంగడి బస్వరాజు ,DR .రాజు,లోకేష్, ఈరన్న, రాజు,రాముడు,పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనూ రాజకీయజోక్యం యదాతదం

**సింగరేణి సొమ్మును దోచుకోవడంలో ఎలాంటి మార్పు లేదు - గుర్తింపు సంఘ ధ్రువపత్రం జారీకి మోకాలడ్డుతున్నది ఎవరు**

**నాలుగేళ్ళ కాలపరిమితితో గుర్తింపు పత్రం జారీ చేయాలి - సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**




**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంకు తీసిపోని విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి సంస్థపై ఆధిపత్యం చెలాయిస్తూ రాజకీయ జోక్యానికి పాల్పడుతోందని ఈ విధానం సింగరేణి సంస్థ మనుగడకు ప్రమాదకరంగా మారిందని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్ ఆరోపించారు. యూనియన్ కేంద్ర కార్యాలయం 'శేషగిరిభవన్'లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర పాలకులు సింగరేణి సంస్థను దోచుకోవడమే ధ్యేయంగా పెట్టుకున్నారని సొమ్మొకరిది సోకొకరిది అన్న చందంగా పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు, కార్మిక వాడల అభివృద్ధికి, కార్మిక కుటుంబాల సంక్షేమానికి వినియోగించాల్సిన సియస్ఆర్ నిధులను దారి మళ్లించుకుటూ సంస్థకు, కార్మికులకు ద్రోహం చేస్తున్నారన్నారు. ఎన్నికలు జరిగి ఎనిమిది నెలలు కావస్తున్నా గుర్తింపు ధ్రువపత్రం అందించడంలో యాజమాన్యం మీనమేషాలు లెక్కిస్తోందని, ధ్రువపత్రం జారీకి మోకాలడ్డుతున్నదెవరని ప్రశ్నించారు. నాలుగేళ్ల కాలపరిమితితో గుర్తింపు పత్రం అందించాలని డిమాండ్ చేశారు. టిజిబికెఎస్ సంఘానికి ఆరేళ్ళు గుర్తింపు హొదాను కొనసాగిస్తే నోరుమెదపని కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు ఏఐటీయూసీకి రెండేళ్ల కాలపరిమితి ఇస్తామంటే సంబరపడటం సరైంది కాదని, ఏఐటీయూసీని వదిలించుకోవడానికి జరుగుతున్న కుట్రను న్యాయపరంగా తిప్పికొడతామన్నారు. మెడికల్ బోర్డు వ్యవస్థ అవినీతికి అడ్డాగా మారిందని, రూ.6లక్షల నుంచి రూ.8లక్షల వసూలు చేస్తూ అనర్హులను అన్ఫిట్ చేస్తున్నారని ఆరోపించారు. పక్షవాతానికి గురై, మూడు స్టెంట్లు వేయించుకున్న ఓ కార్మికుడిని డబ్బులు ఇవ్వలేదనే నెపంతో ఫిట్ చేసి డబ్బులు చెల్లించిన కార్మికుడు ఆరోగ్యాంగా వున్నా అన్ఫిట్ చేస్తున్న సంఘటనలు, పదవి విరమణ పొందిన కార్మికులను కూడా బోర్డు మెడికల్ చేసిన సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఈ అవినీతి అక్రమాలపై సిబిఐ సిఐడితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులనుంచి సాధారణ ఉద్యోగివరకు ఈ అవినీతిలో హస్తం ఉందని, సిఎంఓ ప్రమోషన్లో కూడా లక్షల రూపాయలు చేతులు మారాయన్నారు. అనారోగ్యం బారినపడి రిఫర్ చేస్తున్న కార్మికుల వద్ద నుంచికూడా నిబంధనలు విరుద్ధంగా డబ్బులు రికవరీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం, యాజమాన్యం తమ తీరు మార్చుకొని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో నాయకులు మిర్యాల రంగయ్య, సారయ్య, వీరభద్రయ్య, వై.వి రావు, సమ్మయ్య, వంగ వెంకట్, రాంగోపాల్, గట్టయ్య, రమణమూర్తి, కిష్టాఫర్, రాములు, రాము తదితరులు పాల్గొన్నారు.

# అయిజ సింగిల్ విండో సహకార సంఘాలకు ఆదర్శం

**అక్షర విజేత/అయిజ:** నూతన DCO జి.శ్రీనివాసులు అయిజ సింగిల్ విండో సందర్శన రైతులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని PACS లకు సూచన నాణ్యమైన ఎరువులు,పురుగుమందులు సరసమైన ధరలకు ఇవ్వడంపై ప్రశంస.అయిజ సింగిల్ విండో సూపర్ మార్కెట్ 10 నెలల్లోనే విజయం.సొసైటీ తమ నష్టాలను కోటి రూపాయలు తగ్గించింది. సిబ్బంది సంఖ్య 7 నుంచి 19 కి పెరిగింది.అధ్యక్షుడు, పాలకవర్గం పనితీరుపై DCO ప్రశంసలు.



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు PACS కేవలం రుణాలు మంజూరు చేసే సంస్థలుగా మాత్రమే కాకుండా,రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని జోగులాంబ గద్వాల జిల్లా నూతన సహకార శాఖాధికారి DCO జి.శ్రీనివాసులు అన్నారు నల్గొండ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన ఆయన శుక్రవారం నాడు అయిజ సింగిల్ విండోను సందర్శించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతులకు నాణ్యమైన ఎరువులు,పురుగు మందులు సరసమైన ధరకు అందుబాటులో లేకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ సమస్యను అధిగమించేందుకు అయిజ PACS స్వయంగా రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులను విక్రయించడం అభినందనీయమని అన్నారు.సొసైటీ ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్‌ను పరిశీలించిన శ్రీనివాసులు,తాను గత 15 సంవత్సరాలుగా నల్గొండ జిల్లాలో పనిచేశానని,ఎక్కడా కూడా ఇటువంటి సూపర్ మార్కెట్ ఏర్పాటు కాలేదని,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఇదే ప్రథమమని,కేవలం 10 నెలల్లోనే ఊహించని స్థాయిలో వ్యాపారం జరగడం, సంతోషకరమని అన్నారు.సొసైటీ రికార్డులను పరిశీలించిన ఆయన,నాలుగు సంవత్సరాల క్రితం కోటి 25 లక్షల రూపాయల నష్టాల్లో ఉన్న ఈ సొసైటీ,ప్రస్తుతం కోటి,రూపాయలకు పైగా నష్టాన్ని తగ్గించడమే కాకుండా, ఎలాంటి ఓవర్ డ్యూ లేకుండా,సకాలంలో రుణాలను రెన్యువల్ చేయించడం అభినందనీయమని అన్నారు.నాలుగు సంవత్సరాల క్రితం కేవలం 7మంది సిబ్బందితో ఉన్న ఈ సొసైటీ ,ప్రస్తుతం,19మందికి ఉపాధి కల్పిస్తోందని,ఇది అధ్యక్షుడు మరియు పాలకవర్గం సమర్థవంతమైన పనితీరుకు నిదర్శనమని శ్రీనివాసులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో అయిజ సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి,డైరెక్టర్ బోయ ఉసేని,కార్యదర్శి మల్లేష్ సిబ్బంది జీవన్,శ్రీనివాస్,రఘు,భక్త ప్రహల్లాద్,రాజు తదితరులు పాల్గొన్నారు..

## మా భూమిని మాకు ఇప్పించి కొత్త పట్టాదారు పాసుబుక్‌లు ఇవ్వాలి

**-వెలుగుమట్ల భూదాన్ భూముల రైతులు**



**అక్షర విజేత ఖమ్మం:**-స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో వెలుమట్లగ్రామపంచాయితీ నిరుపేద బడుగు , బలహీన వర్గాల రైతులు మాట్లాడుతూ మేము గత 30 సంవత్సరాలుగా మొత్తం 27 మంది రైతులము సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు . భూమి మొత్తం సర్వే నెంబరు 147, 148 మరియు 149లో 31 ఎకరాల 7 కుంటల భూమిమేము సాగుచేసుకుంటున్నాము . ఈ భూమి మా తాతల నుండి వంశపార పర్యంగా మాకు సంక్రమించింది . ఈ భూమి పై సర్వ హక్కులు మాకే ఉన్నవి గత 3 సం॥ల క్రితం నుండి కొంత మంది వ్యక్తులు మా వ్యవసాయ భూమిని దౌర్జన్యంగాఆక్రమించారు . ఈ భూమి మాది అని మేము అందరము అక్కడికి వెళ్ళగా మా మీదకు ఆడవాళ్ళను ఉసిగొల్పి దౌర్జన్యంగామమ్ములనుతిడుతున్నారు . ఈ విషయపై గతంలో మేము అందరము ఖమ్మం జిల్లా కలెక్టర్ కి విన్నవించుకోగా కలెక్టర్ మా భూమిని పరిశీలించి ఆ వ్యవసాయభూమి ఈ 27 మంది రైతులకే చెందుతుంది అని చెప్పి అక్కడ వాళ్ళకు మేము న్యాయం చేస్తాము మీరు ఖాళీ చేయండి అని చెప్పినారు . ఇంత వరకు మా భూమిని ఆక్రమించిన వాళ్ళు ఇంకా అక్కడే గుడిసెలు వేసుకొని ఉంటున్నారు . ఈ విషయమై హైకోర్టు %డబ్ల్యూ.పీ%. 29021 / 2019, 31.12.2019 మా 27 మంది రైతులకు అనుకూలముగా ఆర్డరు ఇచ్చినది . కావున మా యందు దయ ఉంచి జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొని మా మా భూమిని మాకు ఇప్పించి అక్కడ వేసిన గుడిసెలు తొలగించి మాకు న్యాయం చేయాలని పత్రికముకంగా వేడుకున్నారు . ఇట్టి భూమికి మాకు క్రొత్త పట్టాదార్ పాసుపుస్తకము ఇవ్వగలరని ప్రభుత్వాన్ని మరియు సంబంధించిన అధికారులను కోరారు . ఈ కార్యక్రమంలో బందెల వెంకన్న , బందెల కృష్ణ , షేక్ సొందు , షేక్ గోరే మియా , దోమల రాము , లకావత్తు నాగేశ్వరరావు , షేక్ సైదాబీ , షేక్ ఆశ , షేక్ జానీ మియా , మద్దె నాగమణి , బుచ్చి రాములు , దుర్గారావు , రామస్వామి , మోతిరయ్య , వెంకటరత్నం , వీరస్వామి , రమ , రాజారావు , బి వెంకన్న తదితరులు పాల్గొన్నారు .

## బాదిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటా

**ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25000 తక్షణ సహాయం**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి:** వనపర్తి ఈనెల 28వ తేదీ బుధవారం సాయంత్రం పెద్ద మందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుల కుటుంబాలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఆదేరువు కోల్పోయిన ఆ కుటుంబాలకు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మొదటగా మృతి చెందిన యువకుడు శ్రీపురంచందు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించే వారి తల్లిదండ్రులను ఓదార్చి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. తక్షణ సహాయంగా రూ.25000 అందించారు అనంతరం మరో యువకుడు కావలి అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కుటుంబాలకు ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటానని... ఎలాంటి అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబ సభ్యులకు రూ .25 వేల రూపాయలను తక్షణ సహాయం కింద ఆయన అందించారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరైన Ex ఎంపీపీ జె విజయ్ కుమార్



**అక్షర విజేత/గట్టు:** జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గట్టు మండలం లో ప్రాతమిక ఆరోగ్య కేంద్రం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన మంద హుస్సేన్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హాజరై వారిని శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా Ex ఎంపీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ,గత 11 సంవత్సరాలుగా గట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్వో గా పని చేస్తూ నేడు పదవి విరమణ చేయబోతున్న హుస్సేన్ సార్ సేవలు మరువలేనివని గత 11 సంవత్సరాలుగా ఈ మండలంలో వైద్య రంగంలో చాలా సేవ చేశాడని ఈ పీహెచ్సీకి ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీలు నాయకులను ఆశా వర్కర్లను అంగన్వాడీ టీచర్స్ తో సమన్వయం చేసుకుంటూ తన బాధ్యతను ఎంత చక్కగా చేపట్టారు పిహెచ్సి లో మౌలిక వసతుల అభివృద్ధికి.108 అంబులెన్సులు102 అమ్మ ఒడి వాహనం అంబులెన్స్ ఏర్పాటుకు సబ్ సెంటర్ల అభివృద్ధికి మాతో ఎంతో సమన్వయంతో పనిచేసి వైద్య రంగ అభివృద్ధికి విశేష సేవలు అందించినందుకు కృతజ్ఞతలతో అభినందనలు తెలియజేశారు గత33 సంవత్సరాల నుంచి ఆరోగ్య శాఖలో సేవలు అందించిన హుస్సేన్ కి సహకరించిన కుటుంబ సభ్యులకు అభినందలు తెలిపారు.నేడు వారు ఉద్యోగ విరమణ చేసిన వారి సేవలు అవసరమైతే మరల ఉపయోగించుకునే విధంగా జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప ఏదైనా అవసరమైతే వారిని ఇదే శాఖలో కొనసాగించే విధంగా వైద్యశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు సందర్భంగా వారికి మరోసారి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో సిద్ధప్ప,%జుఇ% జడ్పీటీసీ బాసు శ్యామల మాజీ ఎంపీటీసీలు రంగస్వామి ఎస్ కృష్ణ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి షుక్రిక్ నల్లన్న గౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ తిమ్మప్ప పార్టీ సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు,గద్వాల్ తిమ్మప్ప వి,నాగన్న వైద్య సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు..

## కేటి దొడ్డి మండలంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**అక్షర విజేత** : పాఠశాల పనులను త్వరతగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశం.జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పనులను త్వరతగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు.శుక్రవారం జిల్లా పరిధిలోని కేటి దొడ్డి మండలంలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, డార్మేటరీలు, డైనింగ్ హాల్, తదితర ప్రాంతాలను తిరిగి పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న పనులను ముఖ్యంగా నీటి సరఫరా , విద్యుత్ తదితర పనులను త్వరగా పూర్తి చేయాలనీ సంబందిత అధికారులకు ఆదేశించారు. వాష్‌రూమ్‌లు వాటి సదుపాయాలు, ట్యాప్ కనెక్షన్లు ఎలా ఉన్నాయనే అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. ప్రస్తుతం కేజీబీవీబీ పాఠశాల మార్లబీడులో కొనసాగుతుందని కలెక్టర్ కు పాఠశాల సిబబంది తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో గ్రీనరీ చెట్లు కరివేపాకు, మునగా, చింతతో పాటు రకరకాల పూల మొక్కలు నాటాలన్నారు. ఫ్లోరింగ్ మొత్తం గ్రీనరీ మరియు తరగతి గదిలో వెంటిలేషన్ సరిగా ఉండేలా చూడాలని సూచించారు. అన్ని పనులను వేగంగా పూర్తి చేసి సెప్టెంబర్ 5 లోగా పాఠశాలను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కేజీబీవీ సమీపంలో ఉన్న రెసిడెన్షియల్ స్కూల్ స్థలం వివరాలను సర్వేయర్, డిప్యూటీ తహసీల్దారును అడిగి తెలుసుకున్నారు. సర్వేయర్‌లు మ్యాప్ ద్వారా వివరాలను కలెక్టర్ కు వివరించారు. రెసిడెన్షియల్ స్కూల్ ప్రదేశంలో రాళ్లు పాతి ఏలాంటి ఆక్రమణలు జరగకుండా చూడాలని ఆదేశించారు.అనంతరం సబ్ సెంటర్‌ను పరిశీలించి పెండింగ్ పనులను పూర్తి అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ స్థలం ఎన్ని ఎకరాలు ఉంది, బడ్జెట్ ఎంత వచ్చిందని, నిర్మాణానికి ఎంత సమయం పడుతుందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిహెచ్సి నిర్మాణానికి టెండర్లను త్వరతగిన ప్రారంభించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకోని రావాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగా రావు, డిఎంహెచ్ఓ సిద్ధప్ప, స్పెషల్ ఆఫీసర్ పద్మావతి, మిషన్ భగీరథ ఈ.ఈ శ్రీధర్ రెడ్డి ,జిల్లా కోఆర్డినేటర్ ఫర్జానా బేగం, డిప్యూటీ తాసిల్దార్ సాంబ శంకర్ ,సర్వేయర్ పెన్నయ్య, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి

### జిల్లా ఎస్పీ



**అక్షయ విజేత గద్వాల్ టౌన్:** గద్వాల గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకులకు, ప్రజలకు జిల్లా ఎస్పీ శ్రీ టి.శ్రీనివాస రావు ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు.గణేష్ మండపాల నిర్వహకులు విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్ ద్వారా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని,ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి.వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి.గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం జరిగేందుకు అవకాశం ఉంటుంది కావున ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట అడటం,లక్కీ డ్రాలు నిర్వహించడం,అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం,పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు,ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## పాఠశాలల్లో ఉన్న సమస్యల్ని MEO ద్రుష్టికి తెచ్చిన అఖిల పక్షం

**అక్షర విజేత/అయిజ:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం లో గత రెండు రోజులుగా అయిజ అఖిలపక్ష కమిటీ అయిజ పట్టణంలోని భరత్ నగర్ దుర్గా నగర్ పాఠశాలలను పరిశీలించి అక్కడ సమస్యలను వాటితోపాటు మండలంలోని అనేక గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో ఉన్న సమస్యలను అయిజ ఎంఈఓ దృష్టికి తీసుకురావడం జరిగింది.ముఖ్యంగా భరత్ నగర్ లో టాయిలెట్స్ లేకపోవడం మధ్యాహ్న భోజనంలో క్వాలిటీ లేకపోవడం గమనించింది.దుర్గా నగర్ లో అపరిశుభ్రంగా పాఠశాల పరిసరాలు రెండు గదులు నిర్మించిన వాటిని సంపూర్ణంగా పూర్తి చేయకపోవడం విద్యార్థులకు అందుబాటులోకి తేకపోవడం టాయిలెట్స్ లేకపోవడం పాఠశాల ఆవరణలోనే రాళ్ల కుప్ప ఉండటం,పాఠశాల ఆవరణలో ఉన్న వంటగది అపరిశుభ్రంగా ఉండటం,విద్యార్థులకు తగిన గదులు లేకపోవడంతో అక్కడి టీచర్లు విద్యార్థులు పడుతున్న బాధల్ని ఎంఈఓ దృష్టికి తీసుకురావడం జరిగింది దీంతోపాటు సిందనూరు గ్రామంలో టాయిలెట్స్ లేవని ఆ గ్రామ ప్రజలు ఎంఈఓ దృష్టికి తీసుకురావడం జరిగింది,మొత్తం మండలంలో పాఠశాలల్లో టాయిలెట్స్,మంచినీటి కొరత,మధ్యాహ్న భోజనము సరిగా పెట్టకపోవడం, టీచర్ల కొరత,కాంపౌండ్ల కొరత,గదుల కొరత ఉందని ఈ ముత్తాం సమస్యల్ని కలెక్టర్ దృష్టికి, విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సంపూర్ణంగా అయిజ మండలంలో విద్యావ్యవస్థను మార్పు చేయడానికి తగిన సౌకర్యాలు కల్పించాలని, పర్యవేక్షణ సరిగా ఉండాలని,అఖిలపక్షం ఎంఈఓ దృష్టికి తెచ్చింది.మన ఊరు మన బడి కింద ఎంపికైన పాఠశాలల్లో సంపూర్ణంగా పనులు జరగలేదని ప్రభుత్వాల నుండి వాటికి బిల్లులు రాకపోవడం వల్లే అసంపూర్ణంగా ఉన్నాయని వాటిని కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి అసంపూర్ణమైన అన్ని పాఠశాలల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ముఖ్యంగా ఇంజనీరింగ్ అధికారులు అనేక అసంపూర్ణమైన ప్రణాళికలతో రూపొందించిన గదులు అసంపూర్ణమైన టాయిలెట్స్ అసంపూర్ణమైన



ప్రహరీ గోడలు అపరిశుభ్రమైన నిలయమైన పాఠశాలలు ఉన్నాయని,వీటిపట్ల పర్యవేక్షించాలని టీచర్లు సమయ భావన పాటించేటట్లు చూడాలని ఎంఈఓ దృష్టికి తీసుకురావడం జరిగింది మండలంలోని అన్ని పాఠశాలలో ఉన్న కొరతలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రజాప్రతినిధులకు,కలెక్టర్ కు విద్యాది కార్లకు విన్నవిస్తామని అఖిలపక్షం ఎంఈఓ కి సూచించింది.పాఠశాల సమస్యల్ని లిఖితపూర్వకంగా ఇస్తే వాటిని ప్రభుత్వానికి పంపుతామని తెలుపుతూ ఎంఈఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అయిజ కేజీబీవీ పాఠశాల S O.ఉపాధ్యాయురాళ్లు సమయం పాటించడం లేదని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని MEO ద్రుష్టికి తీసుకురావడం జరిగింది,ఈ కార్యక్రమంలో అయిజ అఖిల పక్ష కమిటి నాయకులు,వివిధ గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా పెద్ద ఆస్పత్రికి రోగమొచ్చింది

-అపరిశుభ్రత తో కునారిల్లు తున్నది

ప్రగతిశీల మహిళా సంఘం- పి ఓ డబ్ల్యు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్




**అక్షర విజేత ఖమ్మం :-** నెలల తరబడి శానిటైజర్ సమస్యతో బిల్డింగ్ నాలుగు వైపులా సానిటరీ పైపులు లీకుతో గోడల నిండా మలమూత్రాల వ్యర్థం కారుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటము ఆడుతున్నారని ప్రగతిశీల మహిళా సంఘం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, రాష్ట్ర నాయకులు మందా సురేష్ లు విమర్శించారు. స్థానిక ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ మాతా శిశు ఆరోగ్య కేంద్రం ముందు పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం, పి ఓ డబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈసందర్భంగావారుమాట్లాడుతూఉమ్మడి ఖమ్మం జిల్లా కు ఆరోగ్య కేంద్రం అయినా ప్రభుత్వ హాస్పిటల్ మరియు మాత శిశు ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ నాలుగు వైపులా శానిటరీ పైపులు బ్లాక్ మరియు లీక్ అయి మలమూత్రల వ్యర్థం గోడల నిండా కారుతున్నాయి అని లేబర్ రూమ్ నుండి మొదలుకొని ఆపరేషన్ థియేటర్, 1వ ఫ్లోర్ 2వ ఫ్లోర్ బాత్రూం లు మొత్తం బ్లాక్ అయి కంపు కొడుతున్నాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, మలమూత్రలవ్యర్థంవాసనతట్టుకోలేక మెయిన్ గెట్ మూత వేసారే తప్ప బాగుచేయాలనే ఆలోచన రాలేదు అన్నారు, ఓపీ డాక్టర్ రూమ్ లు, పీడియాట్రిక్ విభాగలాల్లో ఉండే హ్యాండ్ వాష్ సింక్ లు కూడా లీక్ అయి చేతికి కట్లు వేసినట్టు బ్యాండెజ్ వేసారన్నారు, వేలాది మంది ప్రజలు వైద్యం కోసం హాస్పిటల్ కి వస్తే ఉన్న రోగాలు పోయి కొత్త కొత్త రోగాలు వచ్చే ప్రమాదం పొంచి ఉందని టీ హబ్ లో రేడియాలజిస్ట్ లేక స్కానింగ్ కోసం ప్రైవేటు డయాగ్నస్టిక్ ల్యాబ్ లను ఆశ్రయించి జేబులో ఉన్న కాస్తా డబ్బులు కాజేసుకొనే పరిస్థితి ఉన్నదని ఓపీ లో డాక్టర్ రాసే మెడిసిన్, ఫార్మసి లో లేక ప్రైవేట్ మెడికల్స్ కి వెళ్లి తెచ్చుకొనే పరిస్థితి ఏర్పడింది అని హాస్పిటల్ లో చూపించుకోవడానికి వచ్చే ప్రజలకు తగ్గట్టు వైద్య సిబ్బంది లేక ఒకొక్క సారి ఓపీ కూడా దొరకడం లేదని ప్రభుత్వాలు మారిన, ముగ్గురు మినిస్టర్లున్న పేదోని పెద్ద ఆసుపత్రి మెరుగుపడటం లేదని వారు ఘాటుగా విమర్శించారు. తక్షణమే హాస్పిటల్ మరియు మాత శిశు ఆరోగ్య కేంద్రం లో నెలకొన్న శానిటరీ, శానిటైజర్ సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని, అన్ని రకాల మందులు సదుపాయం కల్పించాలని, సీజన్, డెంగ్యూ వైరల్,జరాలపట్ల వైద్య సిబ్బంది అప్రమత్తం అవ్వాలని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి,పి ఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఝాన్సీ, జిల్లా సహాయ కార్యదర్శి శోభ, పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భరత్, జిల్లా నాయకులు చందు, నగర కార్యదర్శి రవీందర్,అశోక్, జడ మోహన్ రావు, వెంకటేశ్వర్లు ,చందు, వనిత,సింధు, అంజలి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు..

## కిరాణం కొట్టులో దొంగతనం



**అక్షర విజేత నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో పాండవ చెలక కాలనీలో నోముల రాధాకృష్ణమూర్తి కిరాణం కొట్లో చోరీ జరిగింది. ఆయన వివరాల ప్రకారం ఆయన కొడుకు ఇంటి దగ్గరికి పిల్లల్ని చూడటానికి ఖమ్మం వెళ్లారు తెల్లవారుజామున వచ్చి చూసేసరికి వేరే తాళం వేసి ఉన్నది, వారు వెంటనే తాళం పగలగొట్టి తీయంగా అనుమానం వచ్చింది, తీర ఇంటి లోపలికి వెళ్లి చూడగా బీరువాలు ఉన్న 10000, రూపాయలు ఆమె చెవుల దిద్దులు పోయాయని ఇంటి యజమాని కృష్ణమూర్తి ఆరోపించారు, చెన్నారం గ్రామంలో అనుమానం ఉన్నట్టు చెప్పారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి కేసు నమోదు చేసుకొని విచారణ కొనసాగిస్తున్నారు

## ఎల్ఓసి కాపీఅందించిన ఎమ్మెల్యే విజయుడు



**అక్షర విజేత వడ్డేపల్లి :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ వడ్డేపల్లి మండలం పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన రాజోలి సుంకన్న ఆపరేషన్ కొరకు రూ: 5,00,000/- లక్షలు రూపాయలు ఎల్ఓసి కాపీని ఎంఎల్ఏ విజయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి,బాబి,పుల్లూరు రఘురెడ్డి, రాజు,శివ,తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ కోటా రాంబాబు



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిళ్ల పాటి రమేష్ వివాహానికి ప్రముఖ వైద్యులు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు,ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు భద్రాచలం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ ముఖ్య నాయకులు పసుపులేటి వెంకటనారాయణ, రామన్నపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నందిగామ ప్రభాకర్ రావు, మదిర నియోజకవర్గ ప్రముఖ నాయకులు బి ఎన్ ఆర్, బొబ్బిళ్ళ పాటి బాబురావు,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రమేష్, స్థానిక క్లస్టర్ ఇంచార్జ్ నందిగాం సందీప్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఆఖరి శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**అక్షరవిజేత ఖమ్మం:-**సంప్రదాయాలకు నిలయం అయిన టువంటి శ్రీ రామకృష్ణ విద్యాలయం లో ప్రతీ సంవత్సరం లాగా నే సామూహిక వరలక్ష్మి వ్రతం రెండు వందలకు పైగా ముత్తైదువలతో ఘనంగా పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినారు . పూజా సామగ్రి , తీర్థ ప్రసాదాలు అన్నీ పాఠశాల వారే ఏర్పాటు చేసి సంప్రదాయంగా జరిపించారు . శ్రావణ మాసం లోని ఆఖరి శుక్రవారం కావున ముత్తైదువులు అందరూ పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ముఖ్య వక్త గా కరి స్వర్ణలత వచ్చిన మహిళలకు శ్రావణ శుక్రవారం గురించి , వరలక్ష్మి వ్రత వైభవం గురించి , మన హిందూ సాంప్రదాయాల గురించి తెలియజేశారు . ప్రధానాచార్యా సంతోషా గౌతం మాట్లాడుతూ వచ్చిన మాతలు అందరూ చాలా బాగా ఏర్పాట్లు చేశారు అని సంతోషం గా ఆశీర్వదించారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల విభాగ్ కార్యదర్శి వే మవరపు సుబ్బారావు , కమిటీ సభ్యులు గుంటి అశోక్ , మతాజీలు , పోషకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు .

# అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలి గోకినపల్లి





**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం మరియు వ్యవసాయ శాఖ కార్యాలయంలో ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు ఏవోకి మెమోరాండంఅందించారు. ఈ సందర్భంగా. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ అశ్వారావుపేట మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు.. మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి ఎన్నికల ముందు రైతు లకు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని, అదే విధంగా షరతులు లేకుండా అర్హులైన వారందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని,రైతు భరోసా,పంట బీమా, రైతు పథకాలు, ప్రభుత్వం ప్రీమియం చెల్లించి అమలు చేయాలని, రైతులకు అవసరమైనన్ని కొత్త రుణాలు ఇవ్వాలని,ధరణి సమస్యను పరిష్కరించాలని పోడు భూములకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులందరికీ పట్టాలి వాళ్ళని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఆగస్టు 15 నాటికల్లా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి చూపెడతానని చెప్పిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన వాగ్దానం రాష్ట్రంలో ఇప్పటికీ అనేక రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కాలేదని,రైతులందరూ రైతు వేదికలు, బ్యాంకులు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి కనబడుతుందని. ఈ రుణమాఫీ కాని పరిస్థితి ప్రభుత్వ లోపమా, బ్యాంకు ల లోపమా,అనేది అర్థం కావట్లేదని రుణమాఫీ కాని వారికి వెంటనే రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందించాలి. 20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని,కౌలు రైతులను గుర్తించి నిర్దిష్ట చర్యలు చేపట్టాలని,వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయలు జీవన భృతిని వెంటనే అమలు చేయాలి జీవన వ్యాయానికి అనుగుణంగా పెంచాలి అని ఎన్నో సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని అన్నారుగిరిజనులు , గిరిజనేతర పేదలు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు 2006 అడవి హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఏఐపి కెవెస్ మండల కార్యదర్శి కంగాల కన్నయ్య. మండల నాయకులు కణితి జోగారావు. కారం రాజులు. సోడెం లక్ష్ముడు. కారం వెంకటేష్. కొమరం పెద్ద గంగారాజు. పి వై ఎల్ నాయకులు కంగాల వెంకటేష్. వాసం పోతురాజు. కొమరం పరమేష్. కణితి గోపాలరావు. పి ఓ డబ్ల్యు మండల నాయకులు కంగాల భూలక్ష్మి. జెడ్డి అజితా. జెడ్డి గంగమ్మ. పూసం శారద. తదితరులు పాల్గొన్నారు,

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు**



**అక్షర విజేత ముదిగొండ:-** నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధి లోని నాగులవంచ గ్రామానికి చెందిన ఉప్పు నాగమణి 30.000-/ జొన్నలగడ్డ రేణుక 18,500-/సిలివేరు.రమాదేవి 21,000-/ ఎస్ కే జాన్ సాహెబ్ 20,000-/ యరదేశి. గోపాల్ రావు 18,000-/లబ్ధిదారులకు నాగులవంచ పంచాయతీ కార్యాలయం నందు చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్నా లబ్ధిదారులు మల్లు భట్టి విక్రమార్క గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకంభం వీరభద్రం, ఆలస్యం బసవయ్య, ముత్తినేని వెంకటేశ్వర్లు, నెల్లూరి రమేష్,కంభం నాగయ్య, యల్లంపల్లి చిన్న అప్పారావు, అనగాని మంగారావు, నెల్లూరి ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులను ఆమోదించాలని కోరిన కటుకూరి శేఖర్ బాబు



**అక్షర విజేత పాల్వంచ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కటు కూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఉత్తమ స్వచ్ఛంద సేవా సంస్థల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అవార్డు గ్రహీత.కటుకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ. ఏ.పి.లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం వారు మాతెలంగాణ రాష్ట్రము నుంచి తిరుమల వచ్చే భక్తులు మా ప్రజాప్రతినిధులు .అయిన .యం.ఎల్.ఏ, యం.ఎల్.షి,, మినిష్టర్, ఇతర .ప్రజాప్రతినిదుల నుండి తీసుకొని వస్తున్న సిఫారస్సు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం వెంటనే అమలు అయ్యేలగా చెయ్యాలని. ఏ.పీ.రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి.నారా చంద్రబాబు నాయుడుని.ఏ.పీ.రాష్ట్ర ప్రభుత్వ హెూం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనితని, తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అఫీసర్ ఈ. ఓ టీ.టీ.డీ.ఈ.ఓ శ్యామల రావుని. ఒక ప్రకటనలో కోరిన కటుకూరి అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కటుకూరి శేఖర్ బాబు, కాకటి సీతారాములు, దాసరి క్రిష్ణ, కనకం రాజు, విసంపెల్లి తిరపతి రావు, నెలమ్రి కళ్యాణ్, చి%శీ%త దుర్గారావు, సగుర్తి రాజా శేఖర్, కన్నం దిలీప్ కుమార్, టీ.టీ.డీ. తిరుమల తిరుపతి దేవస్థానం వారు వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాప్రతినిధుల సిఫారస్సు లేఖలను శాశ్వితముగా ఆమోదించేల తగు కృషి చేయాలని ఏ.పి.రాష్ట్ర ప్రభుత్వన్ని కోరినారు,

## సైబర్ నేరాలకు గురైన బాధితులకు సహాయకులుగా ఉంటూ

# ఫ్రిజ్ అయిన డబ్బులను తిరిగి ఇప్పించేందుకు కృషి చెయ్యాలని



**అక్షర విజేత గద్వాల్ టౌన్:** జోగులాంబ గద్వాల జిల్లాలోసెప్టెంబర్ నెల నుండి 1600, 1601 సిరీస్ తో మొదలయ్యే మొబైల్ నెంబర్ లు మాత్రమే ప్రభుత్వ గుర్తింపు నంబర్లు గా మొబైల్ వినియోగ దార్లకు అవగహన కల్పించాలని సైబర్ సెక్యూరిటీ డి. ఎస్పి సత్తయ్య సైబర్ వారియర్స్ కు సూచించారు.శుక్రవారం జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా లో పోలీస్ స్టేషన్ లలో సైబర్ వారియర్స్ గా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి జిల్లాలో ప్రజలు సైబర్ నేరాల కు గురి కాకుండ మరింత అవగాహన కల్పించుట గురించి, జరిగినా నేరాలలో ఫ్రిజ్ చేసిన డబ్బులు కోర్టు అనుమతి ద్వారా తిరిగి బాధితులకు ఇప్పించుట గురించి, సెప్టెంబరు నెల నుండి 1600,1601 సీరీస్ తో వచ్చే నంబర్స్ మాత్రమే గుర్తింపు పొందినా నెంబర్ గా మొబైల్ వినియోగ దారులు గుర్తించుట గురించి డి. ఎస్పి శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ డి.ఎస్పి మాట్లాడుతూ ౧ ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త మార్గాలలో మోసాలకు పాల్పడుతున్నారు అని, మొబైల్స్ వినియోగ దారులు జాగ్రత్త పడుతూ నేరగాళ్ల కాల్స్ కు స్పందించక పోవడం ద్వారా సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రతపడవచ్చు అని ఆ దిశగా ప్రజలకు అవగహన కల్పించాలని అన్నారు.పెరిగిపోతున్న ఆర్థిక మోసాలకు చెక్ పెట్టేందుకు భారత ప్రభుత్వం ఆర్థిక సంస్థల ద్వారా లావాదేవీలు మరియు సేవా సంబంధిత వాయిస్ కాల్ల కోసం ప్రత్యేకంగా మొబైల్ ఫోన్ సిరీస్‌ను కేటాయించిందనీ, బ్యాంకులు, బీమా ప్రొవైడర్లు మరియు ఇతర ఆర్థిక సంస్థల నుండి చట్టబద్ధమైన కాల్‌లను మొబైల్ వినియోగ దారులు సులభంగా గుర్తించడంలో సహాయపడే విదంగా కొత్త సీరీస్ నెంబర్ లను తీసుకురావడం జరిగిందనీ అవీ మొదట 1600, 1601సిరీస్ నెంబర్ తో వచ్చే కాల్స్ ను మాత్రమే గుర్తింపు నెంబర్ గా గుర్తించాలని , సెప్టెంబర్ లో అమల్లోకి వచ్చే ఈ నంబర్స్ పై ప్రజలకు అవగహన కల్పించాలని అన్నారు.అలగే సైబర్ నేరాలకు హెల్ప్ లైన్ నెంబర్ గా ఉన్న 1930 బిజి వస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లో బాదితుల నుండి పిర్యాదు తీసుకొని పోర్టల్ లో పిర్యాదు చెయ్యాలని, ఈలాంటి విషయాల పట్ల కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లో పోలీస్ స్టేషన్ లలో పని చేసే సైబర్ వారియర్స్ , సైబర్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంజోగులాంబ గద్వాల్ జిల్లా

# సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు

**2364 మందిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణకు ఆమోదం**

**వీరిలో 243 మంది మహిళలు త్వరలోనే ఉత్తర్వుల జారీ - సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి**



**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**సింగరేణి కాలరీస్ కంపెనీలో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థలో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు ఉపరితల గనులు విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా డైరెక్టర్(పర్సనల్)కు ఆదేశాలు జారీ చేశామన్నారు. సెప్టెంబరు 1వ, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేసినట్లుగా తెలిపారు. సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థ లో చేరిన వారిని తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోందని తెలిపారు. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తోందని ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుందన్నారు. అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుందని క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నట్లు ఈ నేపథ్యంలో సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని ఎన్.బలరామ్ సూచించారు. ఉద్యోగాల కోసం ఎందరో ఉన్నత విద్యావంతులు నిరీక్షిస్తున్నారని కానీ సింగరేణిలో సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరల్ మజ్దూర్లుగా క్రమ బద్ధీకరించినందున ఇంకా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్యూటీలకు గైర్హాజరు కావొద్దని సమయ పాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో కంపెనీ ఆధ్వర్యంలో వెయ్యికి పైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని అర్హులైన వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అన్ని అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కంపెనీ వ్యాప్తంగా కార్పోరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17 మంది, ఇల్లందులో 9 మంది, మణుగూరులో 21 మంది, భూపాలపల్లిలో 476 మంది, రామగుండం-1 ఏరియాలో 563 మంది, రామగుండం-2 ఏరియాలో 50 మంది, రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో 240 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది, మందమర్రి ఏరియాలో 299 మంది, బెల్లంపల్లిలో 9 మందిని రెగ్యులరైజ్ చేయబోతున్నట్లుగా వెల్లడించారు.

# ప్రశాంతంగా గణేష్ నవరాత్రులు నిర్వహించాలి : ఏసీపీ రఘు

**అక్షర విజేత / సత్తుపల్లి :** గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించాలని కల్లూరు ఏసీపీ రఘు సూచించారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో గణేష్ నవరాత్రుల మండపాల నిర్వాహకులతో శు క్రవారం సమావేశం నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ ఎటువంటి అవాంచనియా సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల నిర్వహణకు కచ్చితంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని పోలీసులు అనుమతి తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ వారిని సంప్రదించి వారి అనుమతితో విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, ఆస్లీలా నృత్యాలు ప్రదర్శించడం వంటివి చేస్తే చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్కి ఇబ్బందులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏ మతాన్ని కించపరిచేలా ప్రసంగాలు, మనోభావాలు దెబ్బతినేలా చేయరాదన్నారు. మండపాల నిర్వాహకులు మండపాలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో సత్తుపల్లి సీఐ కిరణ్ కుమార్, రూరల్ సీఐ ముత్తిలింగం, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



# రుణమాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం

## సర్వేని తనిఖీ చేసిన మధిర ఏడిఏ ఎస్. విజయ చంద్ర



**అక్షర విజేత బోనకల్ :** మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రుణమాఫీ కానీ రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగినది. రుణమాఫీ సర్వే లో భాగంగా మొత్తం 125 రైతు కుటుంబ సభ్యులకు గాను, 79 రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మధిర ఏ డి ఏ విజయచంద్ర తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధ్రువీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్సులు, లోన్ అకౌంట్ జిరాక్సులు, పట్టాదారు పాస్బుక్ నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలి అని ఏడీఏ పేర్కొన్నారు. షెడ్యూలు ప్రకారం, శనివారం రామాపురం, గార్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ అధికారుల బృందాన్ని సంప్రదించగలరని ఏడిఏ, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, బద్దల కార్తీక్, నాగినేని నాగసాయి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం నుంచి ఒకే ఒక్కరూ ఏఐసీసీకి ఎంపిక

**అక్షర విజేత/అయిజ:**తెలంగాణ రాష్ట్రం నుంచి ఏఐసీసీ కి ఎంపిక కాబడిన ఒకే ఒక వ్యక్తి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డా. SA సంపత్ కుమార్ యింతకు ముందు ఏఐసీసీ కార్యదర్శి గా మహారాష్ట్ర ఇన్చార్జి గా పనిచేసిన సంపత్ కుమార్ ఢిల్లీలో జరిగిన ఏఐసీసీ ముఖ్య సమావేశంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే మహారాష్ట్ర ఇన్చార్జ్ గా ఉన్నటువంటి డా. %ూూ%. సంపత్ కుమార్ నీ ఈరోజు ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వం ఛత్తీస్గడ్ రాష్ట్రానికి ఇన్చార్జిగా ఏఐసిసి కార్యదర్శిగా నియమించారు,ఈ సందర్భంగా,సంపత్ కుమార్ మాట్లాడుతూ కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీలో తప్పక గుర్తింపు ఉంటుది అని దానికి యిది ఒక ఉదాహరణ అని అన్నారు,చాలా కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ పైన పూర్తి విశ్వాసం తో ఉన్నానని దానిని కేంద్ర నాయకత్వం గుర్తించిందని అన్నారు నాకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు కేంద్ర నాయకత్వానికి తల్లి సోనియా గాంధీకి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి,రాహుల్ గాంధీకి, KC వేణుగోపాల్ కి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అన్ని రాష్ట్రాల్లో బలోపేతం చేయడానికి తనవంతు పాత్ర పోషిస్తానని అన్నారు.బిజెపి చేస్తున్నటువంటి అరాచక పాలనను ఎక్కడికి అక్కడ ఎప్పటికప్పుడు ఎండగడతానని తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రజా పాలన చాలా అద్భుతంగా కొనసాగుతుందని రాబోయే10 ఏళ్లు కూడా కాంగ్రెస్ పార్టీయే తెలంగాణలో అధికారంలో ఉంటుందని అన్నారు తెలంగాణ రాష్ట్రం లో కూడా మంచి గౌరవం దక్కబోతుంది అని ధీమా వ్యక్తం చేసారు.కాంగ్రెస్ పార్టీ నాకు కన్నా తల్లి లాంటిది అని సోనియమ్మ ఆశీస్సులతో తెలంగాణ లో కూడా గౌరవప్రదమైన.

పదవి దక్కబోతోంది అని తెలిపారు త్వరలోనే ఢిల్లీ నాయకుల్ని కలిసి వారికి ధన్యవాదాలు తెలియజేస్తానని అన్నారు

# మున్సిపాలిటీలో కీలక పోస్టులన్నీ ఖాళీ

## - భర్తీకాక ప్రజలకు ఇబ్బందులు - ఇన్‌చార్జీలతోనే కొనసాగుతున్న పనులు

కాగజ్‌నగర్, ఆగస్టు 30: కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో కీలక పోస్టులన్నీ ఖాళీలుగా ఉన్నాయి. ఈ మున్సిపాల్టీలో 71పోస్టులు ఉండగా, ఇందులో ప్రస్తుతం 51మంది ఉద్యోగులు వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్నారు. ఇంకా 20పోస్టులు ఖాళీలుగానే ఉన్నాయి. పూర్తి స్థాయిలో సిబ్బందికి లేకపోవటంతో ఇన్‌చార్జ్‌లతోనే వెళ్లదీయాల్సిన పరిస్థితి ఏర్పడింది. శానిటరీ జవాను 2పోస్టులు ఉండగా ఇందులో 1 ఖాళీగా ఉంది. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు 2ఉండగా, అందులో ఒకటి ఖాళీగా ఉంది. అలాగే సీనియర్ అసిస్టెంట్‌లు 4 పోస్టులు ఉండగా, ఒక పోస్టు ఖాళీ ఉంది. జూనియర్ అసిస్టెంట్లు ఏడు పోస్టులుండగా, ఇందులో మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాచ్‌మెన్ పోస్టులు రెండు ఉండగా, ఒక పోస్టు ఖాళీగా ఉంది. పబ్లిక్ హెల్త్ వర్కర్స్ 34మంది ఉండాల్సి ఉండగా, ఇందులో 12పోస్టులు ఖాళీగా లున్నాయి. అటెండర్లు ముగ్గురు ఉండాల్సి ఉండగా, ఒక పోస్టు ఖాళీ ఉంది. ఇంతవరకు ఆయా ఖాళీల్లో ఎవరినీ భర్తీ చేయలేదు. పట్టణంలోని టౌన్‌ప్లానింగ్ పోస్టులో పనిచేస్తున్న అధికారి యశ్వంత్ ఇన్‌చార్జీగా కొనసాగుతున్నారు. ఆయన కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, డీటీసీపీవో, నస్పూర్, ఆదిలాబాద్, చెన్నూరు మున్సిపాల్టీలకు ఇన్‌చార్జీగా విధులు నిర్వహిస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారి పట్టణంలో నూతన ఇళ్ల నిర్మాణానికి అనుమతుల కోసం విచారణ చేయటం, ఆక్రమణల తొలగించాల్సి ఉంటుంది. ఇంతటి ముఖ్యమైన స్థానానికే ఇన్‌చార్జి అధికారి కేటాయించారు. దీంతో కొన్ని సందర్భాల్లో పనులు ముందుకు సాగక పట్టణవాసులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా టెక్నికల్ అధికారి మధు ఇక్కడ పనిచేయాల్సి ఉండగా నస్పూర్ మున్సిపాల్టీలో ఇన్‌చార్జీగా కొనసాగుతున్నారు. ఈ మధ్య వర్షాలు కురవడంతో వివిధ వార్డుల్లో పారిశుధ్యం పేరుకుపోయింది. దీనిని శుభ్రం చేయించాల్సిన బాధ్యత శానిటరీ ఇన్‌స్పెక్టర్లపై ఉంటుంది. ఆయా పోస్టులో ఒక్కరే ఉన్నారు. మరొకటి ఖాళీగా ఉండటంతో ఇన్‌చార్జీతో కొనసాగిస్తున్నారు. ఇన్‌చార్జిల పాలన కొనసాగుతండటంతో పట్టణ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తి పన్ను వసూలు సమయంలో కూడా పూర్తి సిబ్బంది లేక పోవటంతో వివిధశాఖల్లో పనిచేసే సిబ్బందికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ వసూళ్ల కోసం పంపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయిలో అధికారులను కేటాయించి మున్సిపల్ పురోభివృద్ధికి కృషి చేయాలని పట్టణవాసులు డిమాండు చేస్తున్నారు.

# శ్రీ దుర్గా చికెన్ షాప్ ను ప్రారంభించిన విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు



**అక్షర విజేత ఖమ్మం:-** పాకబండ బజార్ బొనకల్ క్రాస్ రోడ్ దగ్గరలో శ్రీ దుర్గా చికెన్ షాప్ ను విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు ప్రారంభించారు . ఈ షాప్ లో హిందు బంధువులు అందరికీ హలాల్ రహిత జట్కా / ముర్ధర్ మాంసం అమ్మబడును అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోప్రైటర్ రాజీవ్ చారి , విలసాగరపు నాగేశ్వరరావు , రజినీ , మాణిక్యాల రామ్మోహన్ రావు , పాలేపు రాము , బెందడి శ్రీనివాస రావు , పిల్లలమర్రి వెంకట్ , రంజిత్ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు .

# మీరు ఏ ఆపదలో ఉన్న మీకు అండగా నేనుంటా ఎమ్మెల్యే జారే



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ. గత వారం రోజుల కాలం నుంచి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బిజీబిజీగా గడిపి. అందరూ ఏ క్షేమాలు అడిగి తెలుసుకుంటూ ఆపదలో ఉన్నవారికి నేను అండగా ఉంటా అంటూ భరోసా ఇస్తూ ప్రతి కుటుంబంలో పెద్ద కొడుకులా ధైర్యం చెప్పి వర్షాలు సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం రాత్రి పగలు అని తేడా లేకుండా ప్రజల కోసం నిత్యం కష్టపడుతూ 24 గంటల్లో 20 గంటలు ప్రజలతోనే గడుపుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ. ఈరోజు హైదరాబాద్ ఎం ఎన్ జె అంకలాజీ క్యాన్సర్ హాస్పిటల్లో. చంద్రుగొండ మండలం. రావికంపాడు గ్రామానికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లు. అనారోగ్య సమస్యతో ట్రీట్మెంట్ పొందుతుండగా హాస్పటల్ కెళ్ళి వారిని పరామర్శించి కుటుంబ సభ్యుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకొని. మెరుగైన చికిత్స కొరకు తప్పకుండా సహకరిస్తానని మీరెవరు అధైర్యపడుద్దని కుటుంబ సభ్యులకు ఇచ్చారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి

## -ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్




**అక్షర విజేత ఖమ్మం:-** నగరంలోని వినాయక చవితి గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అన్ని శాఖలు సమన్వయంతో పక్కాగా చేపట్టాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్లో స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో వినాయక చవితి పండుగ, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణేష్ లు ప్రతిష్టించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.